




# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

సోమవారం,
ఫిబ్రవరి 9, 2026

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-


# జిల్లాలను రద్దుచేయం : సీఎం రేవంత్

**జిల్లాల పునర్విభజనపై అపోహలు వద్దు.. అవసరమైతే అసెంబ్లీలో చర్చ తర్వాతే నిర్ణయం**

**బీఆర్ఎస్ అంటే బ్లాక్‌మెయిల్ రాజకీయ సమితి**

**కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌ను అరెస్ట్ చేసే వరకూ కిషన్‌రెడ్డి కల్వకుంట్ల కిషన్‌రావే**




వరంగల్: రాష్ట్రంలో జిల్లాలను రద్దు చేయడం లేదని, అలాగే కొత్త జిల్లాల ఏర్పాటు చేసే ఆలోచన కూడా లేదని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. జిల్లాల పునర్విభజనపై కొందరు కావాలనే విష ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. ఒకవేళ భవిష్యత్తులో జిల్లాల పునర్విభజన అవసరం వస్తే, తప్పనిసరిగా అసెంబ్లీలో చర్చించి, ప్రతిపక్ష పార్టీల అభిప్రాయాలను కూడా తీసుకున్న తర్వాతే నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. జిల్లాల మార్పులపై ప్రజలు ఎలాంటి అపోహలకు లోనుకావద్దని ఆయన సూచించారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా చెల్పూరులో ఆదివారం నిర్వహించిన ప్రజాపాలనప్రగతిబాట కార్యక్రమంలో సీఎం పాల్గొని ప్రసంగించారు. భూపాలపల్లి జిల్లా ఎటూ పోదని, జిల్లాల మార్పులపై తప్పుడు ప్రచారాన్ని నమ్మవద్దని ప్రజలకు భరోసా ఇచ్చారు.

**ఆలయ అభివృద్ధి పనులకు శ్రీకారం**

ముందుగా హెలికాప్టర్‌లో మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, కొండా సురేఖలతో కలిసి రేగొండ మండలం కొడవటంచ గ్రామానికి చేరుకున్న సీఎం రేవంత్‌రెడ్డి శ్రీ లక్ష్మీనరసింహస్వామిని దర్శించుకున్నారు. అక్కడ రూ.63 కోట్ల వ్యయంతో చేపట్టనున్న ఆలయ పునరుద్ధరణ పనులు, గెస్ట్‌హౌస్ నిర్మాణాన్ని మంత్రి కొండా సురేఖ చేతుల మీదుగా ప్రారంభించారు.

**కుట్రలు, కుతంత్రాలకు తావులేదు**

చెల్పూరులో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో సీఎం మాట్లాడుతూ జిల్లాల పునర్విభజన అంశాన్ని రాజకీయ లబ్ధి కోసం కొందరు వక్రీకరిస్తున్నారని మండిపడ్డారు. కుట్రలు, కుతంత్రాలతో ప్రజల్లో భయాందోళనలు సృష్టిస్తున్న వారిని గుర్తించాలని సూచించారు. ఈ అంశంపై పారదర్శకంగా వ్యవహరిస్తామని, ప్రజల అభిప్రాయాలకే ప్రాధాన్యం ఇస్తామని పునరుద్ఘాటించారు.

**ఆ ముగ్గురి అరెస్ట్‌కు కిషన్‌రెడ్డే అడ్డు**

కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావులను అరెస్ట్ చేయకుండా కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అడ్డుపడుతున్నారని సీఎం ఆరోపించారు. కిషన్‌రెడ్డి కల్వకుంట్ల కిషన్‌రావుగా

(మిగతా 2వ పేజీలో)




# కాంగ్రెస్‌ది భస్మాసుర హస్తం: కేటీఆర్

రెండేళ్ల పాలనలో ఆరు గ్యారంటీలు ఆవిరే

రైతుబంధు, యూరియా కోసం రైతుల అవస్థలు

అవినీతిఅరాచక పాలనకు ఫోరెన్సిక్ ల్యాబ్ ఘటన నిదర్శనం

మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు కర్రు కాల్చి వాత పెట్టాలి

# ఉగ్రవాదంపై రాజీ లేదు.. ద్వంద్వ ప్రమాణాలకు తావులేదు: ప్రధాని మోదీ

**రక్షణ, నిఘా, సముద్ర భద్రతలో సహకారం బలోపేతం**

**ఏఐ, డిజిటల్ టెక్నాలజీ, సెమీకండక్టర్లలో భాగస్వామ్యం విస్తరణ**

**మలేషియా ప్రధాని అన్వర్ ఇబ్రహీంతో ద్వైపాక్షిక భేటీ**



కౌలాలంపూర్, ఫిబ్రవరి 8: ఉగ్రవాదం విషయంలో భారత్ వైఖరి స్పష్టమైందని, ఇందులో ఎలాంటి ద్వంద్వ ప్రమాణాలకు తావులేదని, రాజీపడే ప్రసక్తే లేదని ప్రధాని నరేంద్ర మోదీ మరోసారి స్పష్టం చేశారు. శాంతి కోసం జరిగే ప్రతి ప్రయత్నానికి భారత్ నిరంతరం మద్దతు ఇస్తుందని తెలిపారు. మలేషియా పర్యటనలో భాగంగా ఆదివారం ఆ దేశ ప్రధాని అన్వర్ ఇబ్రహీంతో భేటీ అయిన అనంతరం మోదీ మీడియాతో మాట్లాడారు. ఉగ్రవాద నిరోధం, నిఘా సమాచార మార్పిడి, సముద్ర భద్రత వంటి కీలక రంగాల్లో ఇరు దేశాల మధ్య సహకారాన్ని మరింత బలోపేతం చేస్తామని మోదీ వెల్లడించారు. రక్షణ రంగంలో ద్వైపాక్షిక సహకారాన్ని భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా విస్తరిస్తామని తెలిపారు. ప్రాంతీయ, అంతర్జాతీయ భద్రత అంశాలపై ఇరు దేశాలు సమన్వయంతో ముందుకు సాగాలని నిర్ణయించుకున్నట్లు చెప్పారు.

**భవిష్యత్ రంగాల్లో భాగస్వామ్యం**

భవిష్యత్ సాంకేతిక అవసరాలను దృష్టిలో ఉంచుకొని కృత్రిమ మేధస్సు (ఏఐ), డిజిటల్ టెక్నాలజీలు,

(మిగతా 2వ పేజీలో)

# సిద్దిపేటలో పెద్దపులి బీభత్సం.. ఒక్కరోజే 6 పశువుల హతం!


సిద్దిపేట జిల్లాలో పెద్దపులి సంచారం కలకలం

కోహెడ, నంగునూరు మండలాల్లో వరుస దాడులు

డ్రోన్లు, ప్రత్యేక బృందాలతో గాలిస్తున్న అటవీ అధికారులు

ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరికలు జారీ



వార్త మిర్రర్
సోమవారం, ఫిబ్రవరి 9, 2026

# హయత్‌నగర్‌లో ఘనంగా గౌతమి గ్రూప్ ఆఫ్ స్కూల్ యానివర్సరీ డే

## ఆకట్టుకున్న తండా యశస్విని గౌడ్ డాన్స్ ప్రోగ్రాం- వేషధారణలో ఆకట్టుకున్న చిన్నారి లక్ష్మి అయుక్త సాగర్

హయత్ నగర్ వార్త మిర్రర్ ప్రతినిధి : హయత్ నగర్ లో గౌతమి గ్రూప్ ఆఫ్ స్కూల్ వారి యాజమాన్యం ఏర్పాటుచేసిన యానివర్సల్ డే సందర్భంగా ఏర్పాటుచేసిన కల్చరల్ ప్రోగ్రాంలో తండా యశస్విని గౌడ్ డాన్స్ ప్రోగ్రాం, వేషధారణలో చిన్నారి లక్ష్మి ఆయుక్త సాగర్ చూపరులను, ఉపాధ్యాయులను, పేరెంట్స్ ని ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా తండా యశస్విని గౌడ్ తండ్రి తండా వెంకట్ గౌడ్( ఢిల్లీ భాయ్ )మాట్లాడుతూ గౌతమ్ స్కూల్స్ యాజమాన్యం చదువుతోపాటు ఆటలు, రక్షణ, డాన్స్ లాంటి కార్యక్రమాల్లో పిల్లలను పాల్గొనేలా కృషి చేస్తారని తెలిపారు. విద్యార్థుల లో దాగి ఉన్న సృజనాత్మకతను తీయడం పాఠశాల గొప్పతనం అని గౌతమ్ స్కూల్ వారిని కొనియాడారు





# భువనగిరి మున్సిపల్ ఎన్నికల్లో 28వ వార్డులో గుమ్మల సరిత -మల్లేశం కారు జోరు

## డా, ర్యాకల శ్రీనివాస్ ఆధ్వర్యంలో గుమ్మల సరిత -మల్లేశం గెలుపు కై విస్తృతంగా ప్రచారం





యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి : భువనగిరి మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా 28వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి గుమ్మల సరిత– మల్లేశం గెలుపుకై బిఆర్ఎస్ జిల్లా నాయకులు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ ఆధ్వర్యంలో విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన 6 గ్యారెంటీలను అమలు చేయలేకపోవడంతో ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉందని తెలిపారు. ఏ ఇంటికి వెళ్లిన కేసీఆర్ పాలన గుర్తు చేసుకుంటున్నారని తెలిపారు. గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపిస్తామని ప్రజలే మాకు హామీ ఇస్తున్నారని తెలిపారు. ఈ మున్సిపల్ ఎన్నికల్లో భువనగిరి పై గులాబీ జెండా ఎగురుతుందని తెలిపారు

# లాలాపేట రోడ్డు విస్తరణలో అంతులేని నిర్లక్ష్యం

## అధికారుల వైఫల్యానికి ప్రజలే బలి : మంత్రి వినోద్ కుమార్

## పూర్తిస్థాయి విస్తరణ చేయకపోతే ప్రజా ఉద్యమం తప్పదు





సికింద్రాబాద్, వార్త మిర్రర్ ఫిబ్రవరి 8: లాలాపేట ప్రధాన రహదారి విస్తరణ అంశం మరోసారి తీవ్ర చర్చనీయాంశంగా మారింది. సంవత్సరాలు గడుస్తున్నా రోడ్డు విస్తరణ పనులు పూర్తి కాకపోవడంతో లాలాపేట రహదారి నరకప్రాయంగా మారిందని టీఆర్ఎస్ పార్టీ గ్రేటర్ హైదరాబాద్ జాయింట్ సెక్రెటరీ, సామాజిక కార్యకర్త మంత్రి వినోద్ కుమార్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రోజూ వాహనదారులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నప్పటికీ సంబంధిత శాఖల అధికారులు నిమ్మకు నీరెత్తినట్టుగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. రోడ్డు విస్తరణ పేరుతో కొన్ని గృహాలను మాత్రమే తొలగించి, మిగతావాటిని అలాగే వదిలేయడంతో రహదారి అర్థాంతరంగా మారిందన్నారు. పూర్తిస్థాయిలో గృహాలను తొలగించి రోడ్డు విస్తరణ చేయాల్సి ఉండగా, టౌన్ ప్లానింగ్ అధికారుల నిర్లక్ష్యం వల్ల పనులు ముందుకు సాగడం లేదని ఆరోపించారు.

### అధికారుల అలసత్వం ప్రజలకు శిక్షగా మారిన రోడ్డు

లాలాపేట రహదారిపై ఎక్కడికక్కడ గుంతలు, ఇరుకైన మలుపులు, నిత్య ట్రాఫిక్ జామ్‌లు ప్రజలను తీవ్రంగా ఇబ్బంది పెడుతున్నాయని తెలిపారు. ప్రతి మంగళవారం జరిగే వారపు సంత సమయంలో అంబులెన్స్‌లు కూడా సకాలంలో వెళ్లలేని పరిస్థితి నెలకొందన్నారు. స్కూల్ పిల్లలు, వృద్ధులు, మహిళలు ప్రాణాలను పణంగా పెట్టి రహదారి దాటాల్సిన దుస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు.

### జోనల్ కమిషనర్‌పై ఘాటు వ్యాఖ్యలు

ఈ అంశంపై మంత్రి వినోద్ కుమార్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. "దశాబ్దాలు గడిచిపోయినా లాలాపేట రోడ్డు విస్తరణ చేయలేని అధికారులు ఏం చేస్తున్నారు? పూర్తిస్థాయిలో రోడ్డు విస్తరణ చేయకుండా ప్రజలను ఇబ్బందులకు గురి చేయడం ఎంతవరకు సమంజసం? ఇది జోనల్ కమిషనర్ రవి కిరణ్, మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యమా లేక కావాలనే చేస్తున్న నిర్బంధమా?" అని ప్రశ్నించారు. టౌన్ ప్లానింగ్ అధికారులు, సంబంధిత శాఖల ఉన్నతాధికారులు వెంటనే బాధ్యత తీసుకొని చర్యలు చేపట్టకపోతే ప్రజా ఉద్యమానికి దిగుతామని హెచ్చరించారు. ప్రభుత్వం స్పందించాల్సిన గడువు ఎప్పుడో దాటిపోయిందని, ప్రజల ప్రాణాలతో చెలగాటమాడటం తగదని పేర్కొన్నారు.లాలాపేట రోడ్డు విస్తరణ సమస్య చిన్నది కాదని, ప్రజల భద్రతకు సంబంధించిన కీలక అంశమని స్థానికులు అంటున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం జోక్యం చేసుకొని నిర్లక్ష్యం చేస్తున్న అధికారులపై చర్యలు తీసుకొని, పూర్తిస్థాయిలో రోడ్డు విస్తరణ పనులు చేపట్టాలని మంత్రి వినోద్ కుమార్ డిమాండ్ చేశారు. లేకపోతే ప్రజల ఆగ్రహం మరింత ఉద్ధృతమయ్యే అవకాశం ఉందని హెచ్చరించారు.

## రాజకీయ పార్టీగా తెలంగాణ జాగృతి..

# ఏప్రిల్‌లో కవిత కొత్త పార్టీ ప్రకటన!

తెలంగాణ రాజకీయాల్లో మరో కొత్త అధ్యాయానికి తెరలేవనుంది. జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత నేతృత్వంలోని తెలంగాణ జాగృతి సంస్థ త్వరలోనే రాజకీయ పార్టీగా రూపాంతరం చెందనుంది. కొత్త పార్టీ ఏర్పాటు కోసం గత నెలలోనే కేంద్ర ఎన్నికల సంఘానికి (ఈసీఐ) దరఖాస్తు చేసినట్లు విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. అన్ని ప్రక్రియలు సజావుగా పూర్తయితే వచ్చే ఏప్రిల్ చివరి వారంలో లేదా మే మొదటి వారంలో పార్టీని లాంఛనంగా ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. బీఆర్ఎస్ పార్టీ నుంచి సస్పెన్షన్‌కు గురైన తర్వాత తన ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేసిన కవిత, సొంత రాజకీయ వేదిక ఏర్పాటుపై దృష్టి సారించారు. ఇందులో భాగంగా 'జాగృతి జనంబాట' పేరుతో ప్రజల్లోకి వెళ్తూ క్షేత్రస్థాయిలో సమస్యలను తెలుసుకుంటున్నారు. పార్టీ విధానాల రూపకల్పన కోసం వివిధ వర్గాల అభిప్రాయాలు సేకరించేందుకు 50 కమిటీలను ఏర్పాటు చేశారు. "సామాజిక తెలంగాణ" సాధనే లక్ష్యంగా తన పార్టీ పనిచేస్తుందని, రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేస్తుందని కవిత ఇప్పటికే స్పష్టం చేశారు. ఈసీఐ నుంచి పార్టీకి సకాలంలో గుర్తింపు లభిస్తే త్వరలో జరగనున్న జీహెచ్ఎంసీ ఎన్నికల బరిలోనూ నిలిచే అవకాశం ఉందని తెలుస్తోంది. పార్టీ వ్యూహాల రూపకల్పనలో ప్రముఖ ఎన్నికల వ్యూహకర్త ప్రశాంత్ కిశోర్ పాత్ర కూడా ఉండొచ్చనే ప్రచారం జరుగుతోంది. తనకు సెంటిమెంట్ ఎక్కువని, పార్టీ ప్రకటనకు మంచి ముహూర్తం కోసం ఎదురుచూస్తున్నానని కవిత ఇటీవల వ్యాఖ్యానించడం ఈ పరిణామాలకు బలం చేకూరుస్తోంది. త్వరలోనే రాష్ట్రవ్యాప్తంగా సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని కూడా ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.

# తెలంగాణలో సర్పంచ్‌లకు కొత్త అధికారాలు

తెలంగాణలోని గ్రామ పంచాయతీల సర్పంచ్‌లకు రాష్ట్ర ప్రభుత్వం కీలక అధికారాలు అప్పగించింది. ఇకపై అంగన్‌వాడీ కేంద్రాల పర్యవేక్షణ బాధ్యతలను పూర్తిగా సర్పంచ్‌లే చూసుకోనున్నారు. ఈ మేరకు ప్రభుత్వం తాజాగా ఉత్తర్వులు జారీ చేసింది. పౌష్టికాహారం పంపిణీలో జరుగుతున్న అక్రమాలను అరికట్టి, అంగన్‌వాడీ కేంద్రాలను బలోపేతం చేయడమే లక్ష్యంగా ఈ నిర్ణయం తీసుకున్నారు. గతంలో రెండేళ్లపాటు గ్రామాల్లో ఎన్నికైన పాలకవర్గాలు లేకపోవడంతో అంగన్‌వాడీ కేంద్రాల పర్యవేక్షణ పూర్తిగా గాడితప్పింది. చాలాచోట్ల పౌష్టికాహారం పక్కదారి పడుతున్నట్లు ప్రభుత్వం గుర్తించింది. ఈ నేపథ్యంలో ఇటీవలే కొలువుదీరిన కొత్త పంచాయతీ పాలకవర్గాలకు ఈ బాధ్యతలు అప్పగించాలని నిర్ణయించింది. ఇందులో భాగంగా సర్పంచ్‌ల నేతృత్వంలో ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేయనుంది. ఈ కమిటీకి సర్పంచ్ ఛైర్మన్‌గా వ్యవహరించనుండగా, మొత్తం 11 మంది సభ్యులు ఉంటారు. అంగన్‌వాడీ టీచర్ కన్వీనర్‌గా, ఏఎన్ఎం, స్కూల్ సైన్స్ టీచర్, ఒక రిటైర్డ్ ఉద్యోగి, చిన్నారుల తల్లులు ఇందులో సభ్యులుగా ఉంటారు. ఈ కమిటీ ప్రతి నెలా కేంద్రాలకు అందుతున్న బియ్యం, పప్పు, బాలామృతం, గుడ్లు, పాలు వంటి సరుకుల నాణ్యతను, పంపిణీని తనిఖీ చేస్తుంది. ఆరోగ్యలక్ష్మి పథకం ద్వారా గర్భిణులు, బాలింతలకు అందుతున్న భోజనాన్ని కూడా పరిశీలిస్తుంది. లక్షల రూపాయల విలువైన పోషకాహారం లబ్ధిదారులకు సక్రమంగా అందేలా చూడటమే ఈ కమిటీ ప్రధాన విధి.

## ఉగ్రవాదంపై రాజీ లేదు..

# ద్వంద్వ ప్రమాణాలకు తావులేదు: ప్రధాని మోదీ

ఆరోగ్య సంరక్షణ, జాతీయ భద్రత, సెమీకండక్టర్లు, వాణిజ్య రంగాల్లో భారత్‌మలేషియా భాగస్వామ్యాన్ని పెంపొందిస్తామని ప్రధాని ప్రకటించారు. ఈ రంగాల్లో పరస్పర సహకారం ఇరు దేశాల ఆర్థిక అభివృద్ధికి కీలకంగా మారుతుందని అభిప్రాయపడ్డారు. మలేషియాతో భారత్‌కు అత్యంత ప్రత్యేకమైన, చారిత్రక అనుబంధం ఉందని మోదీ గుర్తుచేశారు. భారతీయ మూలాలున్న జనాభా పరంగా ప్రపంచంలోనే రెండో అతిపెద్ద దేశం మలేషియా అని పేర్కొన్నారు. రెండు దేశాల ప్రజల మధ్య గాఢమైన, ఆప్యాయతతో కూడిన సంబంధాలు కొనసాగుతున్నాయని అన్నారు. సంస్కృతి, భాష, సంప్రదాయాలు ఇరు దేశాలను మరింత దగ్గర చేశాయని చెప్పారు. తమిళ భాషపై ఉన్న ఉమ్మడి ప్రేమ ఇరు దేశాల ప్రజలను కలుపుతోందని ప్రధాని మోదీ వ్యాఖ్యానించారు. తమిళ భాష, సాహిత్యం, సంప్రదాయాల పట్ల మలేషియాలో ఉన్న ఆదరణ భారత్‌కు గర్వకారణమని తెలిపారు. ఈ సాంస్కృతిక బంధమే ద్వైపాక్షిక సంబంధాలకు మరింత బలాన్ని ఇస్తోందన్నారు. ద్వైపాక్షిక లావాదేవీల్లో సాధ్యమైనంత వరకు స్థానిక కరెన్సీలను వినియోగించాలన్న భారత్ నిర్ణయాన్ని మలేషియా ప్రధాని అన్వర్ ఇబ్రహీం స్వాగతించారు. ఈ విధానం వాణిజ్యాన్ని మరింత సులభతరం చేస్తుందని అభిప్రాయపడ్డారు. మోదీ మలేషియా పర్యటన సందర్భంగా ఇరు దేశాల మధ్య పలు కీలక ఒప్పందాలు కుదిరినట్లు అధికారులు వెల్లడించారు.

# కమ్యూనిజం సిద్ధాంతం ఉన్న చోట అభివృద్ధి నిల్

త్వరగా బయటపడాలని కోరారు. వామపక్ష తీవ్రవాదంపై ఛత్తీస్‌గఢ్ రాజధాని రాయ్‌పూర్‌లో జరిగిన ఉన్నత స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడారు. "ప్రజాస్వామ్య రాజకీయ వ్యవస్థలో కమ్యూనిస్ట్ భావజాలం మనజాలదు. పశ్చిమబెంగాల్, త్రిపురల్లో కమ్యూనిస్టుల పాలన ముగిసింది. కేరళలో వారి ప్రభుత్వం చివరి ఊపిరి పీలుస్తోంది" అన్నారు. వామపక్ష తీవ్రవాదాన్ని శాంతి భద్రతల సమస్యగానో, అభివృద్ధి లోపంగానో చూడరాదని షా చెప్పారు. "ఇది సిద్ధాంతపరమైన సవాలు. వామపక్ష తీవ్రవాదం పెరగకమునుపు బస్తర్ ప్రాంతంలో శాంతి భద్రతలు పరిస్థితి యూపీ, బిహార్ కంటే మెరుగ్గా ఉండేవి. మరో పదేళ్లలో బస్తర్ దేశంలోనే అభివృద్ధి చెందిన ప్రాంతంగా మారనుంది" అన్నారు. "దేశంలో మావోయిస్ట్ ప్రభావిత ప్రాంతం 90 శాతం మేర తగ్గిపోయింది. మార్చి చివరికల్లా దేశంలో నక్సలిజాన్ని నిర్మూలిస్తాం" అని అమిత్ షా నొక్కి చెప్పారు. "ఛత్తీస్‌గఢ్‌లో వందల సంఖ్యలో నక్సలైట్లు హతమయ్యారు. వేలాది మంది లొంగిపోయారు. మావోయిస్టులు ఆయుధాలు వీడి జనజీవన స్రవంతిలోకి రావాలి. లొంగిపోయిన వారిని ప్రభుత్వం రెడ్ కార్పెట్‌తో ఆహ్వానిస్తుంది" అన్నారు. ప్రభుత్వం ఒక్క తూటా కూడా కాల్చాలనుకోవడం లేదని స్పష్టం చేశారు.

# రోడ్డు ప్రమాద బాధితులను కాపాడితే రూ.25 వేల బహుమతి

తీసుకుంది. ప్రమాదం జరిగిన వెంటనే స్పందించి, క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించి ప్రాణాలు కాపాడిన వారికి రూ. 25,000 నగదు పురస్కారం ఇవ్వనున్నట్లు ప్రకటించింది. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'రహ వీర్' పథకాన్ని రాష్ట్రంలో సమర్థంగా అమలు చేయాలని రాష్ట్ర రవాణా శాఖ నిర్ణయించింది. ఈ మేరకు రవాణా శాఖ అధికారులు ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు అనేకమంది పోలీసు కేసుల భయంతో లేదా ఇతర కారణాలతో బాధితులకు సహాయం చేయడానికి ముందుకు రావడం లేదని, ఈ ధోరణిని మార్చడానికే ఈ పథకాన్ని అమలు చేస్తున్నామని తెలిపారు. బాధితులను ఆదుకున్న వారికి నగదు బహుమతితో పాటు ప్రశంసాపత్రం కూడా అందించి గౌరవిస్తామని స్పష్టం చేశారు. వైద్య నిపుణుల ప్రకారం ప్రమాదం జరిగిన మొదటి గంట సమయాన్ని 'గోల్డెన్ అవర్' అంటారు. ఈ సమయంలో క్షతగాత్రులకు సరైన వైద్యం అందిస్తే ప్రాణాలు కాపాడే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. అయితే, చాలా సందర్భాల్లో బాధితులు సకాలంలో ఆసుపత్రికి చేరకపోవడం వల్లే మరణాలు సంభవిస్తున్నాయి. ప్రజల్లోని భయాలను, అపోహలను తొలగించి, సామాజిక బాధ్యతను ప్రోత్సహించేందుకే కేంద్రం 'రహ వీర్' పథకాన్ని తీసుకొచ్చిన విషయం తెలిసిందే. ఇప్పటివరకు తెలంగాణలో ఈ పథకం అమలులో లేదు. రాష్ట్రంలో పెరుగుతున్న రోడ్డు ప్రమాద మరణాల నేపథ్యంలో ఇప్పుడు ఈ పథకాన్ని ఇక్కడ కూడా అమలు చేయాలని తాజాగా రవాణా శాఖ నిర్ణయించింది. ఈ నిర్ణయంతో ప్రమాద సమయాల్లో మానవతా దృక్పథంతో స్పందించేవారి సంఖ్య పెరుగుతుందని అధికారులు ఆశిస్తున్నారు.



# సొంతగూటికి చేరుకున్న తెలంగాణ ఉద్యమ నాయకులు శెట్టి బాలయ్య యాదవ్

### కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి

తెలంగాణ ఉద్యమకారుడు శెట్టి బాలయ్య యాదవ్ కాంగ్రెస్ పార్టీని వీడి భువనగిరి మాజీ శాసనసభ్యులు పైళ్ల శేఖర్ రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ లో చేరిక పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి వారు ఈ సందర్భంగా మాట్లాడుతూ శెట్టి బాలయ్య యాదవ్ బిఆర్ఎస్ లోకి రావడం చాలా సంతోషకరమని అన్నారు. నాడు ఉద్యమ సమయంలోనే భువనగిరి పట్టణ టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులుగా, బిఆర్ఎస్ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శిగా పనిచేశారని గుర్తు చేశారు. 25 సంవత్సరాలుగా తెలంగాణ రాష్ట్ర సమితి భారత రాష్ట్ర సమితిలో పనిచేసే ఒక ఉద్యమకారుడుగా గుర్తింపు పొందాలని తెలిపారు సామాజిక సంస్థలకు ప్రతినిధిగా ఎన్నో సేవా కార్యక్రమాలను నిర్వహించారని తెలిపారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు జడల అమరేందర్, కొలువుల అమరేందర్, డాక్టర్ ర్యాకల శ్రీనివాస్, కడారి వినోద్, గుమ్మల మల్లేశం సరిత, జనగాం పాండు, కొత్తపల్లి ఆనంద్ యాదవ్, చందం మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు



### ఆపదలో ఉన్న వారికి అండగా ఉంటా- ఈ ఎల్ వి ఫౌండేషన్ చైర్మన్ భాస్కర్

### మృతుడి దహన సంస్కారాలకు ఆర్థిక సహాయం అందించిన ఈ ఎల్ వి ఫౌండేషన్

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి

సంస్థాన్ నారాయణపురం మండలం సర్వేలు గ్రామానికి చెందిన పగిల్ల చంద్రయ్య నేడు మరణించడం జరిగింది. విషయం తెలుసుకున్న ఈ ఎల్ వి భాస్కర్ దహన సంస్కారాల కోసం పదివేల రూపాయలు అందజేయడం జరిగింది , ఈ ఎల్ వి ఫౌండేషన్ చైర్మన్ భాస్కర్ చేసిన మానవతా సహాయానికి గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు,ఈ కార్యక్రమంలో సర్వేల్ ఉపసర్పంచ్ కట్కూరి భాస్కర్, గుండె మల్లేష్ యాదవ్ ,కట్కూరి వెంకటేష్ ,నందగిరి జగత్ ,పగిల్ల యాదయ్య, నరసింహ ,జంగయ్య సురేష్ ,సిలివేరు శివ, ఈ ఎల్ వి టిమ్ సభ్యులు తదితరలు పాల్గొన్నారు.

# గుర్రం వెంకటేశ్వర్లు ను మర్యాదపూర్వకంగా కలిసిన- జానపద గాయకుడు రాము రాథోడ్

### - అపారమైన పేదరికం, కష్టాలను దాటుకొని యూట్యూబ్ వేదికగా స్టార్ సింగర్ గా



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి

మోటివేషన్ స్పీకర్ రిటైర్డ్ ఎంఈఓ గుర్రం వెంకటేశ్వర్లు మర్యాదపూర్వకంగా కలిసిన యూట్యూబ్ స్టార్ సింగర్ రాము రాథోడ్ ఈ సందర్భంగా గుర్రం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ తెలంగాణలోని మహబూబ్?నగర్ జిల్లా గోపాల్‌పూర్ తాండాకు చెందిన జానపద గాయకుడు రాము రాథోడ్ అపారమైన పేదరికం, కష్టాలను దాటుకుని యూట్యూబ్ వేదికగా స్టార్ సింగర్‌గా ఎదిగారు. "రాను బొంబాయికి రాను", "సొమ్మసిల్లి పోతున్నవే" వంటి వైరల్ పాటలతో పాపులర్ అయిన రాము రాథోడ్ తన ప్రత్యేక బంజారా, లంబాడీ జానపద శైలితో గుర్తింపు పొంది, 2025లో బిగ్‌బాస్ తెలుగు సీజన్ 9లో కంటెస్టెంట్‌గా పాల్గొన్నారు. రాము రాథోడ్ ఒక సాధారణ లంబాడీ కుటుంబంలో జన్మించారు. చిన్నతనంలో పూట గడవని పేదరికం కారణంగా ఎన్నో కష్టాలు అనుభవించారు. బాల్యం నుండే పాటలంటే విపరీతమైన ఆసక్తి ఉండేది, తండ్రి ప్రోత్సాహంతో పాటల క్యాసెట్లు వింటూ పెరిగారు. లాక్‌డౌన్‌లో పాటలు రాయడం మొదలుపెట్టిన రాము, "రాను బొంబాయికి రాను" పాటతో సోషల్ మీడియాలో సెన్సేషన్ అయ్యారు, ఈ పాట మిలియన్ల కొద్దీ వ్యూస్ సాధించింది."సొమ్మసిల్లి పోతున్నవే ఓ చిన్ని రాములమ్మ", "రింగు రింగుల జుట్టుదాన", "పచ్చబొట్టు బావయ్యో" వంటి పాటలు ఆయనకు మంచి పేరు తెచ్చిపెట్టాయి అన్నారు




# శ్రీ గణేష్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఫిబ్రవరి 8

జగిత్యాల జిల్లా రాయికల్ మండలం అల్లీపూర్ గ్రామంలో శ్రీ గణేష్ హాస్పిటల్ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ ఆవరణలో డాక్టర్ సందీప్ కుమార్ ఎండి, నవీన మేడం గైనకాలజిస్ట్ ఉచిత వైద్య శిబిరం నిర్వహించి పేషంట్లకు 200 మందికి ఉచితంగా చూసి షుగర్ టెస్టులు, బిపి, ఈసీజీ టెస్టులు, దాదాపుగా 25 వేల రూపాయలు మందులు ఉచితంగా పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ రాజు గౌడ్, హాస్పిటల్స్ సిబ్బంది, గ్రామ పంచాయతీ సర్పంచ్ గౌతమి వెంకటేష్, ఉపసర్పంచ్ వినయ్ కుమార్, వార్డ్ మెంబర్స్ అనుమల్ల రాజ్ కుమార్, వనిత, చంద్రశేఖర్, కారోబార్ రాజేందర్, గంగాధరి రమేష్,అనుమల్ల మల్లేశం, బండారి ముతయ్య, పొట్టవత్తిని నాగభూషణం, యాదవనేని రాజలింగం, చిలివేరి మహేష్, మోర గణేష్,వెంకటేశ్వర్లు రాజ్ గోపాల్ సుధీర్, శ్రీను అల్లీపూర్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# తార్నాక వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కేంద్ర బడ్జెట్--2026--27పై సెమినార్





సికింద్రాబాద్, వార్త మిర్రర్ ఫిబ్రవరి 8....తార్నాక వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కేంద్ర బడ్జెట్--2026--27పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా బడ్జెట్‌లో విద్య, వైద్య రంగాలతో పాటు రక్షణ రంగానికి నిధులు పెంచడంపై డాక్టర్ పి. మోహన్ రావు హర్షం వ్యక్తం చేశారు. యువతకు, రేపటి తరానికి ప్రోత్సాహాన్ని కలిగించేలా ఈ బడ్జెట్ రూపకల్పన చేయబడిందని ఆయన అన్నారు. వ్యవసాయ రంగానికి తగినన్ని నిధులు కేటాయించడం సకారాత్మక నిర్ణయమని అభిప్రాయపడ్డారు.సదస్సులో కీలక ఉపన్యాసం చేసిన హైదరాబాద్ కేంద్ర విశ్వవిద్యాలయం ఆచార్యులు చిట్టెడి చిత్తడి కృష్ణారెడ్డి మాట్లాడుతూ, ప్రతి వ్యక్తి బడ్జెట్‌పై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. అవసరమైన ఉచితాలు ఇవ్వడంలో తప్పులేదని, అయితే చేపలను ఇవ్వడం కంటే చేపలు పట్టడం నేర్పడం ముఖ్యమని అన్నారు. 2014లో పదో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఉన్న భారత్, ప్రస్తుతం ప్రపంచంలో నాలుగో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించిందని తెలిపారు. చిన్న, సూక్ష్మ పరిశ్రమల అభివృద్ధికి ప్రభుత్వం ప్రకటించిన ప్రోత్సాహకాలు ఆయా సంస్థల సమస్యల పరిష్కారానికి తోడ్పడతాయని పేర్కొన్నారు. 'వికసిత భారత్' లక్ష్యంగా ఈ బడ్జెట్ రూపొందించబడిందని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ జి.వి.జి. కృష్ణ, పి. రామ్మోహన్ రెడ్డి, జలంధర్ రెడ్డి, సుజాతమ్మ, డాక్టర్ టి.వి. రావు తదితరులు పాల్గొన్నారు. వీరితో పాటు నాగార్జున నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, తార్నాక సీనియర్ సిటిజన్ అసోసియేషన్ సభ్యులు, తార్నాక బి.ఎస్.ఎస్ సభ్యులు, ఉస్మానియా విశ్వవిద్యాలయం రీసెర్చ్ స్కాలర్స్ హాజరయ్యారు.

# పేదలకు నిత్యవసర సరుకులు పంపిణీ

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఫిబ్రవరి 8

జగిత్యాల జిల్లా రాయికల్ మండలంలోని చింతలూరు గ్రామానికి చెందిన వృద్ధా దంపతుల ఏకైక కుమారుడు ఇటీవల వాహన ప్రమాదంలో మరణించగా వారు పూర్తిగా అనాథలుగా మారారు. రెక్కాడితే గాని డొక్కా నిండని కుటుంబని కుటుంబానికి రాయికల్ పట్టణానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ రాయికల్ ప్రెస్ క్లబ్ (జేపిసి) కోశాధికారి కడకుంట్ల జగదీశ్వర్ నిత్యావసర సరుకులు, బియ్యం, నూనె, పప్పు తదితర సామాగ్రిని అందించారు.ఇట్టి సందర్భంగా ఆయన మాట్లాడుతూ మరింత మంది ముందుకు వచ్చి సహాయం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు వాసరి రవి, సయ్యద్ రసూల్, పడాల రమేష్, బాపురావు రమేష్, తదితరులు పాల్గొన్నారు.



# అన్ని దీక్షల కంటే శివదీక్ష ఎంతో శ్రేష్ఠమైనది

### శ్రీరాజరాజేశ్వర స్వామి దేవాలయంలో స్వాములచే శివ దీక్ష

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఫిబ్రవరి 8

జగిత్యాల జిల్లా రాయికల్ మండలంలోని అల్లీపూర్ గ్రామములోని శ్రీరాజరాజేశ్వర స్వామి దేవాలయంలో మహాశివరాత్రి సందర్భముగా గ్రామములో శివ భక్తులు 41 రోజులు మండల కాలము దీక్ష తీసుకొని శివుని ఘనంగా పూజిస్తున్నారు. ఎక్కడ లేని విధంగా 41 రోజులు శివదీక్ష తీసుకున్న శివభక్తులు అందరికి ప్రతిరోజు భిక్ష, అల్పారం ను శివదీక్ష వెల్ఫేర్ అసోసియేషన్ ద్వారా గత 15 సంవత్సరముల నుండి శివ స్వాములు అందరికి భిక్ష, అల్ప భిక్ష ఏర్పాటు చేయడం జరుగుతుంది అని, శివ స్వాముల అన్నదాన ట్రస్టు అధ్యక్షులు చిట్యాల భూమయ్య, ప్రధాన కార్యదర్శి నామని లక్ష్మీ నరసయ్య, సభ్యులు గణేష్, బండారు ముత్తయ్య, గోడ్డండ్ల శ్రీనువాస్, మండ రాజరెడ్డి, దేవాలయ అనువంశిక అధ్యక్షులు నామని శేఖర్, దేవాలయ ప్రధాన అర్చకులు అంగడి మఠం భువనేశ్వర్ లు మాట్లాడుతూ మహాశివరాత్రి ని పురస్కరించుకొని ప్రతి సంవత్సరము జాగరణ సందర్భముగా నిషి పూజా కార్యక్రమలు శివదీక్ష స్వాముల చే అంగరంగ వైభవంగా నిర్వహించుచున్నాము అని తెలిపినారు. దీక్ష తీసుకొన్న స్వాములు అందరు శివుని పై నమ్మకంతో ప్రతి సంవత్సరము మండల కాలము 41 రోజులు ఎంతో నియమ నిష్టాలతో శివుని ఆరాధించుచు న్నారు. ఎంతో భక్తి శ్రద్ధాలతో అల్లిపూర్ అంగడి ఈశుడి కొలిచితే అనుకొన్న కోరికలు నెరవేరుతాయి అని భక్తుల నమ్మకం .... హర హర మహాదేవా శంభో శంకరా .... ఓం నమః శివాయ ....శివాయ నమః....



# ఎన్నికల ప్రచారం ముగిసిన అనంతరం మున్సిపల్ పరిధిలో ఓటరు కానీ వ్యక్తులు ఉండరాదు

### జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఫిబ్రవరి 8

ఎన్నికల నిబంధనల ప్రకారం, ప్రచార గడువు ముగిసిన తర్వాత ఇతర ప్రాంతాలకు చెందిన రాజకీయ కార్యకర్తలు, మద్దతుదారులు, ప్రచారకులు మున్సిపల్ పరిధిని తక్షణమే విడిచి వెళ్లాలని అన్నారు. నిబంధనలకు విరుద్ధంగా ఎవరైనా కొనసాగితే, వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ఎన్నికల సమయంలో ప్రలోభాలకు గురి చేసే చర్యలు, డబ్బు, మద్యం, బహుమతులు పంపిణీ చేయడం వంటి అక్రమ కార్యకలాపాలపై జీరో టాలరెన్స్ విధానం అమలు చేయనున్నట్లు తెలిపారు. ఈ తరహా చర్యలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. అలాగే, శాంతి భద్రతలకు భంగం కలిగించే అవకాశం ఉన్న రౌడీ షీటర్లు, అసాంఘిక శక్తులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి నిరంతర పర్యవేక్షణ కొనసాగిస్తామని తెలిపారు. ఎన్నికల నియమావళి ప్రకారం, ప్రచార గడువు ముగిసిన తర్వాత సామాజిక మాధ్యమాల ద్వారా ఎన్నికల ప్రచారం పూర్తిగా నిషేధించ బడిందని, వాట్సాప్, ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్ వంటి ప్లాట్‌ఫామ్‌లపై కూడా నిఘా కొనసాగుతుందని పేర్కొన్నారు. ప్రజలు స్వేచ్ఛాయుతంగా తమ ఓటు హక్కును వినియోగించు కునేలా ఎన్నికలు నిర్వహించడమే జిల్లా పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఎన్నికల సమయంలో శాంతి భద్రతల పరిరక్షణ కోసం పోలీస్ శాఖ ప్రత్యేక చర్యలు చేపట్టిందని పేర్కొన్నారు. ఎన్నికల నియమావళిని ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించి, పోలీస్ శాఖకు సహకరించాలని ఎస్పీ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.



# యాదాద్రి భగీరథ సగర అన్నదాన భవన నిర్మాణానికి వనస్థలిపురం సగర సంఘం చేయూత

### 1,56,116/- చందా అందించిన అధ్యక్షులు మెడల ఆంజనేయులు సాగర్





వనస్థలిపురం వార్త మిర్రర్ ప్రతినిధి

యాదాద్రి భగీరథ సగర భవన నిర్మాణానికి సత్రానికి జనరల్ ఫండ్ గా వనస్థలిపురం సగర సంఘం అధ్యక్షులు మోడల ఆంజనేయులు సాగర్1,56,116/- రూ చందా అందించారు, సంఘం జైంట్ సెక్రెటరీ బీసం యాదగిరి 50,116/- రూపాయల చందాను సత్రం గౌరవ అధ్యక్షులు బంగారి నరసింహ సాగర్, కార్యవర్గ సభ్యులు డి.లోకేష్ సాగర్, చందా ని అందించారు. ఈ కార్యక్రమంలో వనస్థలిపురం సంఘం ప్రధాన కార్యదర్శి ప్రముఖ న్యాయవాది రామ్మోహన్ సాగర్, కోశాధికారి గొబ్బూరు ఆంజనేయులు సాగర్, వనస్థలిపురం సగర సంఘ మాజి అధ్యక్షులు కొండయ్య సాగర్, మాజీ ప్రధాన కార్యదర్శి చెన్నయ్య సాగర్,మరియ కురుమూర్తి సాగర్, బాబు సాగర్ ,సత్ర కమిటీ కి ఆర్థికంగా చేయూతనిచ్చారు

# శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయములో ప్రత్యేక పల్లకి సేవ.

వార్త మిర్రర్ జగిత్యాల ప్రతినిధి ఫిబ్రవరి 8

ఆదివారం భానువాసరే మాఘ మాసం శుక్ల పక్షం భాను సప్తమి పర్వదినం సందర్భంగా శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయములో ప్రత్యేక పల్లకి సేవ. సూర్య భగవానుని విశిష్టత :ఆదివారం -- సూర్య భగవానుని ప్రత్యేక దినం ఆదివారం హిందూ సాంప్రదాయంలో సూర్య భగవానుని (సూర్యుని)కి అంకితమైన పవిత్రమైన రోజు ఈ రోజు సూర్యదేవుని ఆరాధించడం వల్ల ఆరోగ్యము, ఆయుష్మానుభవం, విజయం, ధనం, ప్రసిద్ధి లభిస్తాయని విశ్వాసం ఉంది. తదియ పర్వదినం పురస్కరించుకొని జగిత్యాల పట్టణం లోని శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయములో శ్రీ సూర్య భగ వానుకి, ప్రత్యేక పూజల అనంతరం ప్రత్యేక పల్లకి సేవ నిర్వహించడం జరిగినది. తదనంతరం అమృత నిర్గుండి కశాయం ఉచిత వితరణ చేయడం జరిగినది. తదనంతరం సూర్య భగవాన్ కు భక్తులు ముడుపులు కట్టారు. అనంతర శ్రీ సాయి జ్ఞానయజ్ఞం ట్రస్ట్ విజయవాడ, తిరుసాయి ఆద్వర్యం లో ఉచిత హనుమాన్ చాలీసా బుక్స్



పంపిణి చేయడం జరిగినదిఇట్టి కార్యక్రమములో ఫౌండర్ అండ్ ఛైర్మెన్ డాక్టర్ వడ్ల గట్ట రాజన్న, ట్రస్తి గట్టు రాజేందర్, చైర్మన్ వర్కింగ్ ప్రెసిడెంట్ వోడ్నాల శ్రీనివాస్, సహాయ కోశాధికారి గోపి, సహాయ కార్యదర్షి భారతాల రాజ సాగర్-గీత, ఎలిమిళ్ల సత్యనారాయణ, శంకర్, బాలే వెంకటేష్, సాయికృష్ణ, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛ మియాపూర్ డివిజన్ దిశగా తొలి అడుగు ప్రగతి ఎంక్లేవ్‌లో ‘క్లీన్ అండ్ గ్రీన్’ కార్యక్రమం..



శేరిలింగంపల్లి వార్త మిర్రర్ : ఆదివారం రోజున ఉదయం 8 గంటల నుంచి, మియాపూర్ లో కొత్తగా ఏర్పడిన 240వ డివిజన్, ప్రగతి ఎంక్లేవ్ కాలనీలో అట్టేపల్లి రామప్రభు ఆధ్వర్యంలో క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశం కాలనీ మరియు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం, రోడ్లపై చెత్త వేయకుండా చెత్తరహిత, శుభ్రమైన వాతావరణాన్ని ఏర్పాటు చేయడం, అలాగే ప్రజలకు తడి చెత్త -- పొడి చెత్త వేర్పాటు పై అవగాహన కల్పించడం గా ఉంది. స్వచ్ఛ మియాపూర్ డివిజన్ సాధనకు ఇది మొదటి అడుగు, ప్రగతి ఎంక్లేవ్ నుంచే ఈ ఉద్యమం ప్రారంభమైంది. ఈ సందర్భంగా అట్టేపల్లి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మరియు ప్రగతి ఎంక్లేవ్ అధ్యక్షులు అట్టేపల్లి రామప్రభు మాట్లాడుతూ, ఈ తరహా క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమాన్ని ప్రతి ఆదివారం ఒక్కొక్క కాలనీలో నిరంతరంగా నిర్వహిస్తామని తెలిపారు. ప్రజల భాగస్వామ్యంతోనే శాశ్వత మార్పు సాధ్యమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మహిళలు, పిల్లలు, పురుషులు స్వచ్ఛందంగా పాల్గొని శ్రమదానం చేయడం విశేషం. పరిశుభ్రమైన మియాపూర్ డివిజన్ లక్ష్యంతో టీం సభ్యులు చురుకుగా ముందుకు వచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో అట్టేపల్లి రామప్రభు టీం సభ్యులు, అట్టేపల్లి చారిటబుల్ ట్రస్ట్ టీం సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.

## కాంగ్రెస్ పార్టీతోనే దేవరకొండకు సుస్థిర అభివృద్ధి

### 11వ వార్డు సభ్యులు యస్.కే. నవీద్ ను గెలిపించాలి

### 11 వ వార్డ్ ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్యే బాలు నాయక్



దేవరకొండ ఫిబ్రవరి 08 వార్త మిర్రర్:::కాంగ్రెస్ ప్రభుత్వంతోనే ప్రజా సమస్యలకు శాశ్వత పరిష్కారం సాధ్యమని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ స్పష్టం చేశారు. దేవరకొండ మున్సిపల్ ఎన్నికల సందర్భంగా దేవరకొండ పట్టణంలో 11 వ వార్డు సభ్యులు యస్.కే. నవీద్ హస్తం గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన కొనియాడారు. 11 వ వార్డ్ ప్రచారంలో ఎమ్మెల్యే బాలు నాయక్ పాల్గొని, ప్రజలను నేరుగా కలుసుకొని కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలునాయక్ మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమం, పారదర్శక పాలన నిరంతరం కొనసాగాలంటే కాంగ్రెస్ పార్టీని బలపరచాలని, అర్హులైన అభ్యర్థులకు ఓటు వేసి ఆశీర్వదించాలని ప్రజలకు ఆయన పిలుపునిచ్చారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పట్టణాన్ని అభివృద్ధి పథంలో నడిపేందుకు కాంగ్రెస్ పార్టీ సిద్ధంగా ఉందని వివరించారు. ముఖ్యంగా తాగునీటి సమస్య, రహదారుల అభివృద్ధి, డ్రైనేజీ వ్యవస్థ, పారిశుద్ధ్యం, పేదల సంక్షేమం వంటి అంశాలపై కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. ఈ ప్రచారంలో పెద్దసంఖ్యలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, యువకులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీతోనే దేవరకొండకు సుస్థిర అభివృద్ధి

### 10వ వార్డు సభ్యులు గుద్దేటి మాధవి సత్యం ను గెలిపించాలి

### 10 వ వార్డ్ ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్యే బాలు నాయక్



దేవరకొండ ఫిబ్రవరి 08 వార్త మిర్రర్:కాంగ్రెస్ ప్రభుత్వంతోనే ప్రజా సమస్యలకు శాశ్వత పరిష్కారం సాధ్యమని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ స్పష్టం చేశారు. దేవరకొండ మున్సిపల్ ఎన్నికల సందర్భంగా దేవరకొండ పట్టణంలో 10వ వార్డు సభ్యులు గుద్దేటి మాధవి సత్యం హస్తం గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన కొనియాడారు. 10 వ వార్డ్ ప్రచారంలో ఎమ్మెల్యే బాలు నాయక్ పాల్గొని, ప్రజలను నేరుగా కలుసుకొని కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలునాయక్ మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమం, పారదర్శక పాలన నిరంతరం కొనసాగాలంటే కాంగ్రెస్ పార్టీని బలపరచాలని, అర్హులైన అభ్యర్థులకు ఓటు వేసి ఆశీర్వదించాలని ప్రజలకు ఆయన పిలుపునిచ్చారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పట్టణాన్ని అభివృద్ధి పథంలో నడిపేందుకు కాంగ్రెస్ పార్టీ సిద్ధంగా ఉందని వివరించారు. ముఖ్యంగా తాగునీటి సమస్య, రహదారుల అభివృద్ధి, డ్రైనేజీ వ్యవస్థ, పారిశుద్ధ్యం, పేదల సంక్షేమం వంటి అంశాలపై కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. ఈ ప్రచారంలో పెద్దసంఖ్యలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, యువకులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## చత్రపతి శివాజీ ఉత్సవ సమితి బడంగ్‌పేట్ డివిజన్ అధ్యక్షులుగా రేసు నరసింహా రెడ్డి




వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 8 :బడంగ్‌పేట్ డివిజన్ పరిధిలో చత్రపతి శివాజీ ఉత్సవ సమితి అధ్యక్షులుగా రేసు నరసింహా రెడ్డిని ఉత్సవ సమితి సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ ఎన్నికకు సర్కిల్ అధ్యక్షులు పోరెడ్డి శ్రీనివాస్ రెడ్డి గౌరవ అధ్యక్షులు నడిగూడ యాదగిరి అధికారికంగా ఆమోదం తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన డివిజన్ అధ్యక్షులు రేసు నరసింహా రెడ్డి బడంగ్‌పేట్ డివిజన్ కమిటీ కార్యవర్గాన్ని అధికారికంగా ప్రకటించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, ఈ నెల 19వ తేదీన చత్రపతి శివాజీ జయంతిని పురస్కరించుకుని హిందూ సామ్రాజ్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా కర్మాన్ ఘాట్ హనుమాన్ దేవాలయం నుంచి బట్టేల గుట్ట వరకు శివాజీ శక్తి ర్యాలీ నిర్వహించనున్నామని వెల్లడించారు. ప్రతి హిందువు ఈ శక్తి ప్రదర్శనలో భాగస్వామిగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారుఉపాధ్యక్షులుగా జి.సురేందర్, ఈ శ్రీనివాసాచారి, సామల శ్రీకాంత్ రెడ్డి, ప్యాట నరేష్, ప్రధాన కార్యదర్శిగా బంగారు రాజ్ కుమార్, సంయుక్త కార్యదర్శులుగా శ్రీనివాసాచారి, శ్రీరామ్ శర్మ, తీగల సురేందర్ రెడ్డి, కోశాధికారిగా భువన చంద్ర, కార్యవర్గ సభ్యులుగా ఠాకూర్ విజయ్ సింగ్, కొత్త చరణ్ రెడ్డి, సిరికొండ రాజ్ కుమార్, బంగారు సురేష్, విశాల్ సింగ్, రుద్ర ఆనంద్, అంతేడ్పుల మహేందర్,కళ్యాణ్, సునీల్, ఎం. నరేందర్, చంద్ర ప్రకాష్, కోలుగురి శ్రీకాంత్, మల్లికేడి లక్ష్మీకాంత్, అంగళ్ల శ్రీనివాస్ ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో గుర్రం మల్లారెడ్డి బంగారు ప్రభాకర్ రాళ్ళగూడం రామకృష్ణారెడ్డి కుంటి భాస్కర్ ఏనుగు రామ్ రెడ్డి కొంతం ప్రకాష్ రెడ్డిజగదీశ్వర్ రాజు బిట్టు నవీన్ గిరి ప్రవీణ్ పవన్ బంగారు రాహుల్ భరత్ శశిధర్ తదితరులు పాల్గొన్నారు

## తొమ్మిదేళ్లుగా కొనసాగుతున్న కమ్యూనిటీ హాల్ నిర్మాణం పనులు

....అభివృద్ధికి నోచుకోని ఆర్యనగర్

...వసతుల లేమితో అవస్థలు పడుతున్న స్థానికులు





సికింద్రాబాద్, వార్త మిర్రర్ ఫిబ్రవరి 8 :తార్నాక మున్సిపల్ డివిజన్ పరిధిలోని ఆర్యనగర్ అభివృద్ధికి ఆమడ దూరంలో ఉంది. ఆర్యనగర్‌లో చేపట్టిన కమ్యూనిటీ హాల్ నిర్మాణం గత తొమ్మిదేళ్లుగా కొనసాగుతూనే ఉండడం స్థానికుల్లో తీవ్ర అసంతృప్తిని కలిగిస్తోంది. కమ్యూనిటీ హాల్‌కు కేవలం భవన నిర్మాణం పూర్తి చేసి రంగులు వేసినప్పటికీ, అవసరమైన కనీస వసతులు, ఇంటీరియర్ పనులు చేపట్టకపోవడంతో ఇప్పటికీ అది ప్రజలకు అందుబాటులోకి రాలేదు. ఫలితంగా ప్రజాప్రయోజనాలకు ఉపయోగపడాల్సిన భవనం నిరుపయోగంగా మారింది. ఇదిలా ఉండగా, గతేడాది సీసీ రోడ్డు నిర్మాణం పేరుతో బస్తీలోని రోడ్లను తవ్వి వదిలేయడంతో పనులు మధ్యలోనే నిలిచిపోయాయి. దీంతో రోడ్లు గుంతలమయమై ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మరోవైపు డ్రైనేజీలు మురుగు ఏరులుగా మారి రోడ్లపై మురుగు నీరు ప్రవహిస్తోంది. సుమారు 500 కుటుంబాలు నివసిస్తున్న ఈ బస్తీలో పారిశుధ్య సమస్యలు తీవ్రంగా ఉన్నాయి. డిప్యూటీ మేయర్ ప్రాతినిధ్యం వహిస్తున్న డివిజన్‌లోనే ఏళ్ల తరబడి అభివృద్ధి పనులు పూర్తికాకపోవడం, అధికారుల నిర్లక్ష్యం, ప్రజాప్రతినిధుల నిరాసక్తతను స్పష్టం చేస్తోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కనీస మౌలిక వసతులు లేక నిత్యం ఇబ్బందులు పడుతున్నామని వాపోతున్నారు. పాలకులు, అధికారుల నిర్లక్ష్యంతో ఆర్యనగర్ మళ్లీ బూడిదిగడ్డగా మారుతోందని ఆర్యనగర్ యువజన సంఘం నేత, స్వేరోస్ నగర కార్యదర్శి కుమార్ షాను తీవ్రంగా విమర్శించారు. వెంటనే పెండింగ్ పనులు పూర్తి చేసి ప్రజల సమస్యలను పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు.

## మానవత్వం చాటుకున్న ఈ ఎల్ వి ఫౌండేషన్ భాస్కర్



సంస్థాన్ నారాయణపూర్ ఫిబ్రవరి 08( వార్త మిర్రర్):ఆపదలో ఉన్న వారికి ఎల్లప్పుడూ అండగా ఉంటా ఈ ఎల్ వి ఫౌండేషన్ చైర్మన్ ఈ ఎల్ వి భాస్కర్సంస్థాన్ నారాయణపురం మండలం సర్వేలు గ్రామానికి చెందిన పగిల్ల చంద్రయ్య నేడు మరణించడం జరిగింది. విషయం తెలుసుకున్న ఈ ఎల్ వి భాస్కర్ దహన సంస్కారాల కోసం పదివేల రూపాయలు అందజేయడం జరిగింది , ఈ ఎల్ వి ఫౌండేషన్ చైర్మన్ భాస్కర్ చేసిన మానవతా సహాయానికి గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు,ఈ కార్యక్రమంలో సర్వేల్ ఉపసర్పంచ్ కట్కూరి భాస్కర్, గుండె మల్లేష్ యాదవ్ ,కట్కూరి వెంకటేష్ ,నందగిరి జగత్ ,పగిల్ల యాదయ్య, నరసింహ ,జంగయ్య సురేష్ ,సిలివేరు శివ, ఈ ఎల్ విటిమ్ సభ్యులు తదితరలు పాల్గొన్నారు.



## ఇలియాస్ షరీఫ్ అధ్వర్యంలో మెడికవర్, ఎషాస్ హాస్పిటల్ ల సౌజన్యంతో మెడికల్ క్యాంపు..

శేరిలింగంపల్లి వార్త మిర్రర్ : మియాపూర్ డివిజన్ పరిధిలోని ఎం ఎ నగర్ లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఏ బ్లాక్ ప్రెసిడెంట్ ఇలియాస్ షరీఫ్ ఆద్వర్యంలో మెడికవర్ హాస్పిటల్, ఎషాస్ హాస్పిటల్ ల సౌజన్యం తో మెగా మెడికల్ క్యాంపు ను నిర్వహించారు. బీపీ, షుగర్, పల్స్ రేట్, హార్ట్ రేట్,ఈ సి జీ, కంటి చూపు పరీక్షలు, డెంటల్ లాంటి పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అఖిల్ జన్మ దిన వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇలియాస్ షరీఫ్, నదిమింటి కృష్ణ, ఎం నరసింహ, డప్పు రాములు, నాని, ఆసిఫ్, ప్రభాకర్, తౌసిఫ్, సమీర్, ఖుర్షీద్, యాదగిరి, కొండయ్య, మోహన్ తదితరులు పాల్గొన్నారు. మెడికల్ క్యాంపు లో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని వైద్య పరీక్షలు చేసుకుని డాక్టర్ ల సలహాలు సూచనలు పొందారు.



## జిల్లా స్థాయి సి.ఎం.కప్ పోటీలకు అల్లీపూర్ విద్యార్థులు

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఫిబ్రవరి 8

ఇటీవల జగిత్యాల పట్టణం లోని వివేకానంద మినీ స్టేడియం లో జరిగిన జగిత్యాల నియోజకవర్గ స్థాయి సి ఎం కప్ పోటీల లో రాయికల్ మండలం అల్లీపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చేందిన సి హెచ్ మనోజ్, టి. అనూష, పి. శిరీష, ఓ.శశి ప్రియా, షర్మిల, నితీష్, నవదీప్, జిశ్వంత్, ఎండీ. సానా లు కబడ్డీ ,ఖో, అథ్లెటిక్స్, పోటీల్లో ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు పోరండ్ల కిరణ్, పీడీ క్రిష్ణ ప్రసాద్ లు తెలిపారు. ఇందులో ఎంపికైన క్రీడాకారులు త్వరలో జరిగే జిల్లా స్థాయి పోటీలలో పాల్గొంటారు. వీరిని గ్రామ సర్పంచ్ ఎంబరీ గౌతమి, ఉప సర్పంచ్ వినయ్, వార్డ్ మెంబర్లు, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు అభినందించారు.



## శ్రీ మోక్ష లింగేశ్వర స్వామి దేవాలయ భక్తుల సౌకర్యార్థం షెడ్డును ప్రారంభించిన

### ఈ ఎల్ వి భాస్కర్ ఫౌండేషన్ అధినేత భాస్కర్



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి

చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని వలిగొండ రోడ్డులోని శ్రీ మోక్షలింగేశ్వర స్వామి దేవాలయ గర్భగుడి ముందు భక్తుల సౌకర్యార్థం కోసం ఇ ఎల్ వి భాస్కర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్మించిన షెడ్డును ఆదివారం ఇ ఎల్ వి భాస్కర్ ఫౌండేషన్ చైర్మన్ భాస్కర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దేవాలయానికి వచ్చినప్పుడు భక్తులు సరైన వసతి లేక టెంట్లు వేసుకొని ఇబ్బంది పడటం చూసి ఆ ఇబ్బందిని తొలగించాలనే లక్ష్యంతోనే శాశ్వత షెడ్డును నిర్మించామని తెలిపారు. సమాజంలోని ప్రతి ఒక్కరికి నాణ్యమైన విద్య, వైద్యం,యువతకు ఉపాధి కల్పన, ఆధ్యాత్మిక చింతన పెంచడమే ఇ ఎల్ వి ఫౌండేషన్ ప్రధాన ఉద్దేశ్యమని తెలిపారు. కార్యక్రమంలో భక్తులు దేవాలయ కమిటీ నాయకులు ఐ.ఎల్.బి ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు



## ప్రజా సమస్యలు తీర్చడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 8 : మహేశ్వరం నియోజకవర్గం ప్రశాంతిహిల్స్ డివిజన్ లేనినగర్ లో ప్రజలు పడుతున్న పలు సమస్యలు తెలుసుకొని వాటిని పరిష్కరించాడమే మా లక్ష్యంఅని టీపీసీసీ తెలంగాణ ప్రచార కమిటీ సభ్యులు. సామిడి గోపాల్ రెడ్డి తెలిపారు గత 10 సంవత్సరా లుగా డ్రైనేజీ నీరు త్రాగునిరులో కలుస్తు స్థానిక ప్రజలకు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు ఈ సమస్యపై స్పందించిన సామిడి గోపాల్ రెడ్డి వారం రోజుల్లో సమస్యపై పరిస్కారం చూపుతానని స్థానిక ప్రజలకు హామీ ఇచ్చారు ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కాంటెస్టెడ్ కార్పొరేటర్స్ నక్క బాలకృష్ణ, ధరవాత్ స్వామి నాయక్ కోప్షన్ సభ్యులు జేటవత్ రవినాయక్ ఎస్సి సెల్ అధ్యక్షులు స్వాగత్ శ్రీనివాస్ యూత్ వైస్ ప్రెసిడెంట్ వరికుప్పల శివ, జనరల్ సెక్రటరీ టిక్ల కృష్ణ, వంశీ ఇందిరమ్మ కమిటీ కోఆర్డినేటర్ తిరుపతయ్య గడియంల కృష్ణ లోకేష్ నాయక్ మరియు బస్తివాసులు పాల్గొన్నారు